తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
16 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# బీజేపీ చేసిన అభివృద్ధేమీ లేదు

## స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- కడియం కావ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా
- మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి : కడియం కావ్య

**తెలంగాణ లో 10 సంవత్సరాలు బీజేపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఈ ఆర్ ఎల్ గార్డెన్లో ఏర్పాటుచేసిన స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రెండు మండలాల మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీద సురేష్ అధ్యక్షత వహించారు.**

*– స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :*



ఈ సందర్భం గా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అనుకోకుండా కాంగ్రెస్ లోకి వచ్చానని, నిజానికి ఇది కాంగ్రెస్ గెలిచే సీటు, నన్ను నమ్ముకొని ప్రజలు ఓట్లు వేసి నన్ను గెలిపించారని అన్నారు. దేశంలో బీజేపీ పార్టీ దళితులపైన, ముస్లిములపైన, క్రిస్టియన్ లపైన దాడులు జరుగుతున్నాయని, మోడీ రాజ్యాంగాన్ని మారుస్తామంటున్నాడని రిజర్వేషన్ లు ఎత్తి వేస్తామని అంటున్నారని, బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. బీజేపీ అభ్యర్థి వర్ధన్నపేట లో ఏమి చేశాడో మనకు తెలుసు అని , పొలాలు లాక్కుని, ల్యాండ్ పూలింగ్ ల పేరు మీద రైతులను ఇబ్బంది పెట్టాడనీ, భూకబ్జాలు, రియల్ ఎస్టేట్ చేసే వాళ్ళను మనం నమ్మొద్దని అన్నారు.నేను ఎంత నిజాయితీ గా పని చేశానో, అంతే నిజాయితీ గా కడియం కావ్య తో పని చేయిస్తానని, నా బిడ్డ పక్కా లోకల్ అని, నాకు, సింగాపురం ఇందిరా కు ఒక ఛాలెంజ్ లాంటిదని కడియం కావ్యను గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క రూ పనిచేయాలని అన్నారు. నియోజకవర్గం లో సింగ పురం ఇందిరా ను ముందు పెట్టి అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు.

ఈసందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ ఈరోజు ఈ సమావేశానికి పిలవగానే అందరూ సహకరించి హాజరైన నిజమైన కాంగ్రెస్ కార్య కర్తలు అందరికీ ధన్యవాదాలు ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం మనందరం కలిసి కాంగ్రెస్ పార్టీ పార్ల మెంటు ఎన్నికలలో జెండా ఎగరవేయడం ముఖ్యమని, ఆనాడు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో ఏ విధం గా అయితే కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారో ఈనాడు ఎంపీ ఎలక్షన్లు కూడా అదే విధంగా ముందుండి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ను ని గెలిపించాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు.నాయకులందరూకలిసి పనిచేయాలి,కొంచెం కార్యకర్తలు బాధగా ఉండొచ్చు 10 సంవత్సరాలుగా జెండామోసి ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే పార్టీలో చేరడం ద్వారా నాయకుడు కార్యకర్తలు ఇబ్బంది పడకుండా వ్యక్తులను గురించి కాకుండా వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

వరంగల్ పార్లమెంటు నియోజకవ ర్గం ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీయే కేంద్రం లో అధికారంలోకి వస్తేనే సంక్షేమపథకాలు పూర్తిస్థాయి లో పేదలకు అందుతాయనిఅన్నారు.పేదలు, బహుజనులు, ఆదివాసీ లు, మైనార్టీలు, మిగతా 2లో..



## ఆకట్టుకున్న అగ్నిమాపక విన్యాసాలు

ఖానాపూర్ ఏప్రిల్ 15 (జనంసాక్షి) : అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఆ శాఖ సిబ్బంది నిర్వహించిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సోమవారం స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వారు విధులను నిర్వహించే విధివిధానాలను ప్రజలకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శంకర్, మోబిన్, సత్తన్న, చిన్నయ్య, దిలీప్ కుమార్, కృష్ణ, తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇచ్చిన 22 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ అందజేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిని పరిష్కరించి మిగతా 2లో..



## కాంగ్రెస్‌లోకి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్15 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో నిర్మల్ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ని పలువురు కౌన్సిలర్లను, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి హస్తం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందెడపు చిన్నూ,మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,సయ్యద్ అర్జుమంద్ అలీ,పలువురు నాయకులు ఉన్నారు.



2

## చెరువులో పసికందు మృతదేహం

# బీజేపీ చేసిన అభివృద్ధేమీ లేదు

దళితుల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోదీకి కార్పొరేట్ సంస్థలపై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై లేదన్నారు. ఆర్భాటపు ప్రకటనలు తప్ప బీజేపీ నాయకులు చేసేదే ఏమీ లేదన్నారు. బీజేపీ గత మ్యానిఫెస్టోలో ఏడాదికి 2 కోట్ల చొప్పున ఉద్యోగా లు ఇస్తామని ప్రకటించిందని. పదేండ్లలో ఆ హామీ అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇచ్చిం దంటే పక్కా అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కుతుం దని పేర్కొన్నారు. మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగంలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈసమావేశంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న,ఎంపీపీలు కందుల రేఖ గట్టయ్య, సరిత బాలరాజు,పిఎసిఎస్ చైర్మన్ దూదిపా ల నరేందర్ రెడ్డి,నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి,సింగపురం వెంకటయ్య,బూర్ల శంకర్, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య, పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, తోట వెంకన్న, చేపూరి వినోద్,పొట్లపల్లి శ్రీధర్ రావు,కత్తుల కట్టయ్య, కొలిపాక సతీష్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి నరసిం హులు, వెంక టస్వామి, మునిగల రాజు, ఐలోని సుధాకర్, మార్క శ్రీనివాస్,గుజ్జరి రాజు,రాఘ వరెడ్డి, గట్టు రమేష్,పెసరు సారయ్య, జీడి ప్రసాద్, స్వామి నాయక్, కిషన్ రాజ్, యాకయ్య, సంపత్ రెడ్డి, చాడ రాజకుమా ర్, మారపా క నాగరాజు, ఎల్మకంటి నాగ రాజు, హఫీజ్, మేకల మల్లేశం,యాట అశోక్, గుగు లోత్ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## తాడిచర్ల లో నీటి ఎద్దడి

**మల్హర్, ఏప్రిల్ 15(జనంసాక్షి) :** మండల కేంద్ర మైన తాడిచర్ల గ్రామం లోని రెగడిపల్లె కి మంచి నీరు రావటం లేదు. అధికారులకు చెప్పిన సమస్య అలాగే ఉండం తో రేగాడిపల్లి కి చెందిన మహిళా లు త్రాగు నీటి కోసం బిందాలతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు మంచి నీటి సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఒక వైపు ప్రభుత్వం ప్రజల కు మంచి నీటికి ఇబ్బంది లేకుండా చూడాలి అని ప్రభుత్వం చెప్పుతుంటే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.

## బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూరునాగారం, ఏప్రిల్ 15(జనంసాక్షి) :** ఎంపీ ఎన్నికల్లో బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు కోరారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన పార్లమెంటు మండల ఇన్చార్జిలతో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ముందుగా మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిలుగా ఎంపికైన జిల్లా నాయకులు, గుండ్ల దేవేందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, ఎస్టి సెల్ మండల అద్యక్షుడు గుమ్మడి సోమయ్య లను శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పార్లమెంట్ ఎన్నికల మండల ఇన్చార్జీ లు మాట్లాడుతూ మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై సైనికుల వలె పనిచేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఏటూర్ నాగారం మండలంలో 5000 లకు పైబడి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ, క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసి ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, మండల ఉపాధ్యక్షులు ఎండి రియజ్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, వావిలాల నరసింహరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, యూత్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో యాగశాల ప్రవేశం



**పాలకుర్తి ఏప్రిల్ 15 (జనంసాక్షి)** వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు సోమవారం స్వామి శ్రీసీతా రామచంద్ర స్వామి వారికి అభిషేకం,అంకురార్పణ, యాగశాల ప్రవేశం,అగ్ని ప్రతిష్ట, ద్వారా తోరణ ధ్వజ కుంభా రాధనలు మహా వైభవోపేతంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం





- 108 లీటర్ల ఆవు పాలు తో ఏకాదశ రుద్రాభిషేకం

**పాలకుర్తి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని "ఆరుద్రోత్సవం" కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఆదివారం రాత్రి 9 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. వైభవంగా నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలు నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## చెరువులో పసికందు మృతదేహం

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 15(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపుర్ చెరువులో సోమవారం రోజున పసికందు మృతదేహం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం రోజు వయసున్న మగ శిశువు మృతదేహం చెరువు పక్కన కనిపించిందని బాధ్యులు ఎవరో కానీ ఆ దృశ్యం ప్రతి వ్యక్తిని కంటతడి పెట్టించింది. ఎక్కడైనా వదిలేసి వెళ్లిన గాని ఎవరైనా పెంచుకుంటారు అనేటువంటి అభిప్రాయం ప్రజలు వ్యక్తం చేశారు. మాటలు రాని పసికందు మృతదేహం ఎన్నో ప్రశ్నలను ప్రజానీకానికి స్పందించింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపడుతున్నట్లు అలాగే ఈ మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించినట్లు ఎస్సై రాజుకుమార్ వివరాలు తెలిపారు.

## ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

బాధితులకు న్యాయం చేయాలని ఆయన చెప్పారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితప్రజలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్లో రాజకీయ నేత డాన్స్ ఘటనపై

## ఎస్పి కిరణ్ ఖరే విచారణ

- హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్
- ఎస్ఐ విఆర్ కు బదిలీ

**మహాదేవపూర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఉదయం ఓ రాజకీయ పార్టీ నేత డాన్స్ చేసిన ఘటనలో పోలీస్ స్టేషన్ ఇన్చార్జిగా ఉండి, విధి నిర్వహణలో అలసత్వం విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎస్పీ కిరణ్ ఖరే గారు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పోలీసు కుటుంబ సభ్యుల కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించడానికి ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో రాణించాలని, ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, డిపిఓ ఏఓ ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, రిజర్వు ఇన్స్పెక్టర్లు కిరణ్, రత్నం, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఆర్ ధాన్యం మే 30 లోపు అందజేయాలి

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు బ్యూరో,ఏప్రిల్15(జనం సాక్షి):** 2023- 2024 ఖరీఫ్ సిఎంఆర్ ధాన్యం మే 30 తారీకు లోపు అందజేయాలి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా లోని రైస్ మిల్లర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023 -2024 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ధాన్యం అందజేయాలని , ధాన్యం విషయం లో రైస్ మిల్లర్ల యజమానులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రబీ ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలని , కారణాలు చూపించి కోతలు విధిస్తే రైస్ మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ధాన్యం దిగుమతి చేసేకునే సమయం లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ధాన్యం వస్తె వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని , నాణ్యత ఉన్న ధాన్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సివిల్ సప్లై అధికారి రాంపతి , జిల్లాలోని వివిధ రైస్ మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు

● మల్టీ జోన్ -1 ఐజీ ఏవీ రంగనాథ్



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుంటున్నట్టుగా ఫిర్యాదులు అందడంతో ఆదివారం రంగనాథ్ స్పందించారు. మల్టీజోన్-1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాల్లో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఐజీ ఆఫీసు ప్రెస్ నోట్ వెలువరించింది. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదు బంగారం, విలువైన డాక్యుమెంట్లు, చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని కోర్టుల్లో అందజేయడంతో పాటు డబ్బును ఇన్ కంట్యాక్స్ అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 3 రోజులుగా దాడులు చేపట్టామని వెల్లడించారు.

## 21న కురుమ సంఘం మండల కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** కురుమలంతా ఐక్యంగా ఉండాలని, కురుమల హక్కుల కొరకు ఏకతాటిపై నిలబడాలని హనుమకొండ జిల్లా కన్వీనర్ చేవెల్ల మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 21 ఆదివారం రోజున ముల్కనూర్ ఎస్ఆర్కె స్కూల్లో మండల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్త సంపత్ కురుమ ఆదేశానుసారం, మండలంలోని కురుమ కుల బాంధవులంతా హాజరై మండల కమిటీ ఎంపికలో సహకరించాలని కోరారు.

## రంగసాయిపేటలో రాములవారి కళ్యాణానికి ఏర్పాటు పూర్తి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి స్థానిక సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఏర్పాట్ల పూర్తయ్యాయి ఈనెల 17న బుధవారం మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు విద్యుత్ దీపాల ఏర్పాటు కలర్స్ లైట్స్ మామిడి తోరణాలు కట్టడం దేవాలయానికి సంబంధించిన అన్ని రకాల అలంకరణలు పూర్తి చేశారు సుమారు 100 సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో అత్యంత గొప్పగా నిర్వహించే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని నిర్వాహకులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమలగిరి శ్రీధర్ ఆచార్యులు, ఉత్సవ కమిటీ బాధ్యులు వలపదాస్ కృష్ణ విలాసాగరం శ్రీనివాస్ బొలుగొద్దు అనిల్ పాలకుర్తి రవళి సుమన్ సరిత వద్దిరాజు ప్రశాంత్ అలాగే శంకేసి అనిల్ శిరీష్ సుజాత సోమ అనిల్ రామా తదితరులు పాల్గొన్నారు.

## చిరుతపల్లిలో బొడ్రాయి ప్రతిష్ట..



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 15(జనం సాక్షి):** వెంకటాపురం మండలంలోని బర్లగూడెం గ్రామ పంచాయతీ చిరుతపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా కిస్టోజు రవీంద్ర చార్యులు, కిస్టోజు సుధాకర చార్యులు, ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆచార్య విశ్వ కర్మ పెందోటా మురళి మోహన చార్యులు దివ్య హస్తములతో సోమవారం ఉదయం యంత్ర ప్రతిష్ట చేశారు. బొడ్రాయి దాత బాలసాని కృష్ణార్జునరావు, ఎంపిటిసి సమ్మక్క, సర్పంచ్ కోర్స నరసింహ మూర్తి, గ్రామ పెద్దల కోరం జానకి రావు, కురసం మల్లేష్, ఇంకా ఇతర పెద్దమనుషులసమక్షంలో బొడ్రాయి, మహాలక్ష్మి, ఆంజనేయస్వామి, మైసమ్మ, ముత్యాలమ్మ, దేవతలను పెద్దమనుషుల సమక్షంలో పూజార్లు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో తులతూగాలని, ఏమి కాకుండా పాడిపంట,గొడ్డు గోదా అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు చేశారు, కాంగ్రెస్ నాయకులు బొడ్రాయి దాత బాలసాని కృష్ణార్జున రావు పాల్గొని ప్రత్యేక పూజలకు హాజరై మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలు ప్రతి కుటుంబం నుంచి 500 రూపాయలు విరాళాలు ఏర్పాటు చేసుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అంతా కలిసి నవధాన్యాలు, పాలు ఏర్పరచుకొని బొడ్రాయిని నిలబెట్టు కున్నారు. డప్పు కళాకారులన్ృ త్యాలతో గ్రామం అంతా ఆనందాయకంగా మారిందని అన్నారు. గ్రామంలో పూజా కార్యక్రమంలో 10 జంటలతో పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో గ్రామ పెద్దలుకుర్సం మల్లేష్, కోరం జానకిరావు, కోరం రమేష్, ఇర్ప బాబు, చేలే సమ్మయ్య, చేలే వెంకటేష్, బొడ్రాయి దాత బాలసాని కృష్ణార్జున రావు, ఎంపీటీసీ కురసం సమ్మ క్క, సర్పంచ్ కోరస నరసింహమూర్తి, పూజార్లు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## బాసాని ముత్తమ్మ చిత్రపటానికి ఘన నివాళులు



**డోర్నకల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని బూరుగుపాడు గ్రామంలో ఇటీవలే బాసాని ముత్తమ్మ గుండెపోటుతో మృతి చెందడంతో మండలా రజక సంఘ సభ్యులు ఆదివారం బాసాని ముత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆమె కుమారుడు బిజెపి మండల మాజీ అధ్యక్షుడు బాసాని నాగేష్ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల కృష్ణ, మండల అధ్యక్షుడు కొలిపాక విజయ్, మండల ప్రధాన కార్యదర్శి కొడవళ్ళ ప్రేమ్ కుమార్, గొల్లచర్ల శ్రీ దుర్గా రజక సంఘం గ్రామ అధ్యక్షుడు కొడవల సైదులు, ప్రధాన కార్యదర్శి కోడవల వెంకన్న, మండల రజక సంఘ ఉపాధ్యక్షుడు పోగుల వీర బాబు, కొడవళ్ళ యాదగిరి, నాయక పోడు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామ కాంగ్రెస్ నాయకులు దబ్బ శ్రీను, లింగన్న బోయిన వెంకటేష్ ,వేల్పుల సందీప్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి..

● జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 11 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలని, ఆయా సమస్యలపై చట్ట పరంగా తగిన చర్యలు ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

## వరంగల్‌లో పోలీసుల ముమ్మర వాహన తనిఖీలు

● ఆధారాలు లేకుండా రవాణా చేస్తున్న 5.44 లక్షల స్వాధీనం



**వరంగల్ బ్యూరో , ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** ఎలాంటి ఆధారాలు లేకుండా వాహనాల్లో తరలిస్తున్న డబ్బును పోలీసులు పట్టుకున్నారు ఈ మేరకు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ సోమవారం తెలిపారు. వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యములో రాబోయే లోకసభ ఎలక్షన్ లలో భాగంగా నిర్వహించిన వాహనాల తనిఖీలో పోచం మైదాన్ సెంటర్ లో సరియైన ఆధారాలు లేకుండా నగదు డబ్బు రవాణా చేస్తున్న 1). పూనాటీ రాజేష్ తండ్రి హరిబాబు, నివాసం: దేశాయిపేట వరంగల్ కు చెందినతని వద్ద 3. 37 .000/- రూపాయలు 2) ఆకుల యుగేందర్ . గోవిందరావుపేట అను అతని వద్ద 1,09,800 /- 3). బచ్చు చంద్రకాంత , బ్యాంక్ కాలనీ వరంగల్ నుండి 98.000/- మరియు 4) ఒక ఫార్చునర్ వాహనం ఏపీ 36 ఏజీ 3455 గల దాని యందు బిజెపి పార్టీకి చెందిన పాంప్లెట్స్ ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా రవాణా చేస్తున్నందున స్వాధీనంలోకి తీసుకొని మొత్తం నగదు: రూ 5.44.800/- మరియు పార్చునర్ వాహనం ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్చార్జి కి తగు చర్య నిమిత్తం అప్పగించినట్లు ఎసిపి నందిరాం నాయక్ తెలిపారు. ఇట్టి వాహనాల తనిఖీలో పి మల్లయ్య ఇన్స్పెక్టర్ మిల్స్ కాలనీ , శివ కుమార్ ఇన్స్పెక్టర్ , ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లు విఠల్, నవీన్ గోవర్ధన్, మునీరుల్లా, మెహమూద్, చాంద్ పాషా సిబ్బంది పాల్గొన్నారు

# ఇది పోలీస్ స్టేషనా.. లేక డ్యాన్స్ క్లబ్బా?

## ◆ వైరల్ అవుతున్న వీడియో..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో తీసిన ఓ డ్యాన్స్ వీడియో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైరల్ అయ్యింది. మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ భర్త చేసిన డ్యాన్స్ లు తీవ్ర దుమారం లేపుతున్నాయి. పోలీస్ స్టేషన్ లో పని ఉంటే చూసుకుని వెళ్లాలి కానీ, స్టేషన్ లో పోలీసులు 'నేనున్నాను' సినిమాలోని నాగార్జున పాట 'నీకోసం నీకోసం..' అంటూ సాగే పాటను సెల్ లో పెట్టడం, ఆ పాటకు కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్పీటీసీ భర్త డ్యాన్స్ చేయడం జరిగింది. అతన్ని ప్రోత్సహిస్తూ వీడియోలు తీశారు. ఆ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీస్ స్టేషన్ లో ఓ కాంగ్రెస్ నేతతో పోలీసులు ఇంత సన్నిహితంగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఎంత చెబితే అంత అన్నట్లుగా పోలీసులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా ఒక పోలీస్ స్టేషన్ కు కాంగ్రెస్



పార్టీ నాయకుడు దర్జాగా వెళ్లి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇది పోలీస్ స్టేషనా.. లేక డ్యాన్స్ క్లబ్బా.. అంటూ పోలీసుల తీరును తప్పు పడుతున్నారు.

## నర్సరీ మొక్కలను సంరక్షించాలి ఎంపీడీఓ



**నెరడిగొండ ఏప్రిల్15(జనంసాక్షి)**రానున్న వర్షాకాలని దృష్టిలో ఉంచుకుని నర్సరీ మొక్కలు సిద్ధం చేసి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాజ్ వీర్ అన్నారు.సోమవారం రోజున మండలంలోని కొర్టికల్ గ్రామంలో ఎంపీడీఓ రాజ్ వీర్ పర్యటించి ఉపాధిహామీ పథకం కింద కొనసాగుతున్న నర్సరీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హరిత హారం కార్యక్రమంలో భాగంగా నర్సరీ మొక్కలు ఎండ తీవ్రత నుండి కాపాడి మొక్కలకు నీరు పట్టి సంరక్షించాలని, ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా చేపట్టుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు త్రాగునీరు మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత ఎఫ్ఏ,టీఏ జీపీ సెక్రెటరీలను సూచించారు.

## ఫార్మసిస్టు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పున్నం శ్రావణ్



**రేగొండ,ఏప్రిల్15(జనం సాక్షి)**మండలంలోని రంగయ్యపల్లె గ్రామానికి చెందిన పున్నం శ్రావణ్ ను ఫార్మసిస్టు సంక్షేమ సంఘంజయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు.కొత్తగా నియమించబడిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుణ్ణం శ్రావణ్ మాట్లాడుతూ రిజిస్టర్ ఫార్మసిస్ట్ ల సంక్షేమానికి,వారి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కృషి చేస్తానని ఫార్మసీ చట్టాల అమలుకు రిజిస్టర్ఫార్మసిస్ట్ ల హక్కులు ప్రజారోగ్య రక్షణకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తనను ఫార్మసిస్ట్ సంక్షేమసంఘానికి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకుకృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**స్టేషన్ ఘన్పూర్ ,ఏప్రిల్ 15 ,(జనంసాక్షి ) :** మండలంలోని శివునిపల్లిలో వరి ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని సోమవారం జనగామ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తనిఖీ చేశారు.వరి ధాన్యం తేమ శాతం కొలిచే పరికరంతో స్వయంగా పరీక్షించి తేమ శాతం చూశారు.ఈ సందర్భంగా జనగామ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ ఈరోజు నుండే కొనుగోళ్లు ప్రారంభం అయ్యేలా తగు ఏర్పాట్లు చేయాలి అని, ఎప్పటి కప్పుడు రైతుల వారీగా ధాన్యం తేమశాతం పరిశీలన చేసి వెంటనే కొనుగోలు చేయాలని ఇట్టి ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా తగుచర్యలు తీసుకుంటామని సూచనలు జారీ చేసినారు.మండలం నందలి అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభం చేయాలని ఆయా సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఏపిఎం కడారి కుమారస్వామి,ఆర్ఐ అర్జున్, సీసీ ఇంచార్జీ ఉమ, బుక్ కీపర్ లావణ్య, కమిటీ సభ్యులు యాదలక్ష్మి,లింగమ్మ, ఉపేంద్రమహిళా సంఘం సభ్య లు, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్





**భైంసా ఏప్రిల్ 15 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ (సాయినగర్) గల్లి అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ సభ్యులు ప వార్ రామారావు పటేల్ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ ఆశీస్సులతో ప్రజలు ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని,సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు.ఇందులో ఆయా గల్లీల కౌన్సిలర్లు ఎంపిటిసిలు బిజెపి నాయకులు, సీనియర్ నేతలు కార్యకర్తలు, గల్లీ వాసులు భక్తులు, ఉన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన పంజాకల్పన





**తొర్రూరు టౌన్ :ఏప్రిల్ 15 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన పంజ కల్పన సోమవారం తన అనుచర గణంతో హైదరాబాద్ లోని స్థానిక రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్య మరియు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్లు కల్పనకు పార్టీలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి సభ్యత్వం అందించి పార్టీలో స్వాగతిస్తూ ఆమెతోపాటు వారి అనుచర గణాన్ని కూడా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.ఈ సందర్భంగా పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్య మరియు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ల్లు సం యుక్తంగా మాట్లాడుతూ బహుజన్ సమాజ పార్టీ సబ్బండ కులాల సంక్షేమం కొరకు ఉద్యమిస్తూ ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలుపుతూ సమా సమాజ స్థాపన కేవలం బహుజన్ సమా జ్ పార్టీ వల్లనే జరుగుతుందని పేర్కొంటూ బహుజన్ సమాజ పార్టీ ప్రజాహితం కోసం చేపట్టే ప్రజా కార్యక్రమాలను చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు.పార్టీలో చేరిన వారికి భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయన్నారు. అదేవిధంగా నూతనంగా పార్టీలో చేరిన పంజా కల్పన మాట్లాడుతూ పార్టీ చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్ర్రమాలకు ఆకర్షితురాలై పార్టీలో చేరడం జరిగిందని తెలుపుతూ వరంగల్ జిల్లాలో మరియు చుట్టుపక్కల మండలాల్లో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.నన్ను ఆదరి ంచి పార్టీలోకి స్వాగతించిన సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్యకి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు సింగారపు రాజుకి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గఇంచార్జ్ దార్ల శివరాజ్ లకు బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. బహుజన సమాజ్ పార్టీలో చేరినవారు మంద పూర్ణ, మహ మ్మద్ అష్రఫ్, జవ్వాజీ యాకయ్య,పంజా సమ్మయ్య,వంగపల్లి గౌరీ శంకర్,వంగపల్లి దీపక్, పానుగంటి రాధిక,బందెల కవిత,బందెల మహేష్, అబ్బోజు వంశీ,గుండు స్టీఫెన్, మరియు పెండ్లి రాజు తదితరులు చేరారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు బ్యూరో,ఏప్రిల్15(జనం సాక్షి):-**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.శ్రీజ , సిహెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 11 దరఖాస్తులు రాగా ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కరణ నిమిత్తం సిఫారసు చేశారు.ప్రజల నుండి వారం వారం స్వీకరించిన ధరకాస్తులలో పరిష్కరించేందుకు వీలుకానీ పక్షం లో దరఖాస్తుదారునకు అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రజావాణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబందిత శాఖల అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలోఆర్డిఓ కె.సత్య పాల్ రెడ్డి,జిల్లాఅధికారులు పాల్గొన్నారు.



# సర్వాయిపేటలో కార్డన్ సెర్చ్

## గుడుంబా స్వాధీనం చేసుకున్న పోలీసులు



**పలిమెల,ఏప్రిల్15 (జనంసాక్షి)** మండలంలోనీ సర్వాయిపెట గ్రామంలో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మరియు సిఐ రాజే శ్వర రావు ల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సెర్చ్ లో భాగంగా నిషేధిత గుడుంబా తయారీ మరియు సరఫరా చేస్తున్న వారి ఇండ్లల్లో తనిఖీలు నిర్వహించి 400 లీటర్ల బెల్లం పానకాన్ని మరియు 21 లీటర్ల నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తుల మీద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిషేధిత గుడుంబానీ తయారు చేయడం సరఫరా చేయడం చట్టరీత్య నేరం అని హెచ్చరించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రహదారిపై వాహనాలు నడిపే వ్యక్తులు అందరికీ కూడా డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండి, ఆ వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలి అని మరియు మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని సూచించారు. అదే విధంగా మహదేవ్ పూర్ సిఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ సరిహద్దు రాష్ట్రాలు అయిన మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ లకు సంబంధించిన నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఎవరైనా ఇక్కడ ఆశ్రయం పొందడం కోసం వచ్చినట్లు అయితే అట్టి సమాచారాన్ని పోలీసులకి తెలియజేయాలి అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకి వార్షిక పరీక్షలు ముగిసినందున గోదావరిలో ఈతలకి వెళ్ళకుండా చూడాలని తల్లితండ్రులకు సూచించారు. పలిమెల మండలంలో సాధారణ ఎలక్షన్స్ నీ దృష్టిలో ఉంచుకొని అడవి ప్రాంతాలలో కూంబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా అటవీ అధికారులు అటవీ సంరక్షణకై రాత్రి పగలు అని తేడా లేకుండా విధి నిర్వహణ నిమిత్తం అడవి లో తిరుగుతుంటారు. ఇటీవల జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రజలను ఉద్దేశించి అడవి జంతువుల కోసం తీగలు అమర్చినట్లు అయితే కటిన చర్యలు తీసుకుంటామని, అట్టి సమాచారాన్ని మాకు తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఇటీవల విద్యుత్ తీగలు అమర్చిన కాటారంకు చెందిన ముగ్గురిని రిమాండ్ చేసి జైలు కి పంపించడం జరిగిందనీ ఇలాంటి చర్యలను అసలు ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డితో పాటు సిఐ రాజేశ్వరరావు మరియు పలిమెల ఎస్సై తమాషా రెడ్డితో పాటు కానిస్టేబుల్స్ క్రాంతి కుమార్, హమీద్ లు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా లొక్కుంట్ల ప్రవీణ్ నియామకం



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 15(జనంసాక్షి ):** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి పార్లమెంటుకు ఓబీసీ సెల్ నుంచి ఇన్చార్జిలను నియమిస్తూ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నుతి శ్రీకాంత్ గౌడ్ గారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా జనగామ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్ ను నియమించడం జరిగింది. నియామక పత్రాలు అందుకున్న అనంతరం భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇంచార్జ్ లోకూంట్ల ప్రవీణ్ గారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఓ బి సి సెల్ ఇన్చార్జిగా నాకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి కి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి , మరియు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి ఓబీసీ సెల్ తరుపున పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి. పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడంలో బీసీల పాత్ర ఎకువగా ఉంటుందని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బీసీల అందరు మద్దతు తెలిపి ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధా న్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని వల్లెంకుంట, మల్లారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఫ్ఏక్యూ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం విక్రయించొద్దని సూచించారు.రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దతు ధరకంటే తక్కువకు దళారులు ఎవరైనా కొలుగోలు చేస్తే పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనలు కొరకు పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయడానికి అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. కొనుగొలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

## ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీరు అందించాలి

### అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు



**మల్హర్, ఏప్రిల్ 15(జనంసాక్షి)** మండల పరిది లోని వల్లెంకుంట గ్రామాన్ని సోమవారం రోజున భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించి గ్రామం లో మంచి నీటి సమస్య రాకుండా చూడాలి అని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందిం చాలి అని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం సూచించిన ఏడు రిజిస్టార్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఎటువంటి సమస్యలు లేకుండా మంచి నీటిని ప్రజలందరికి అందేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అనంతరం క్రీడాకారులతో వేసవి కాలం లో తీసుకోవలిసిన జాగ్రత్తల గురించి కొద్దీ సేపు ముచ్చటించారు. కెడిసిఎంఎస్ వరి పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీ సర్, పంచాయతీ కార్యదర్శి నరేష్,సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు లో అగ్నిమాపక విన్యాసాలు

### ప్రధాన కేంద్రం లో విన్యాసాలు ప్రదర్శించిన అగ్నిమాపక సిబ్బంది



**ములుగు బ్యూరో,ఏప్రిల్15(జనం సాక్షి) :-**అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం రోజు ములుగు పట్టణ ంలోని ప్రధాన కూడలిల వద్ద అగ్ని మాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ చర్యల గురించి వివరించి, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.ములుగు బస్టాండ్ ప్రాంగణంలో అగ్నిమాపక విన్యాసాలను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఎండీ.అబ్దుల్ రహీం, టి.నగేష్ ,పి.మధుసూదన్ డిఒపి, ఆర్.భార్గవ్ ఫైర్ మాన్, ఎం.మహేందర్ ఫైర్ మాన్ మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాచర్ల గణేష్



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 15 , ( జనం సాక్షి ) :**మండలంలోని తానెదర్పల్లిలో కొత్తపల్లి రాజారాం (59) మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్నవ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ అక్కడకు చేరుకొని రాజారాం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి,మాజీ మార్కె ట్ డైరెక్టర్ మాచర్ల రఘురాములు , మాజీ గ్రామ శాఖ అధ్యక్ష్యుడు గాదె పురుషోత్తం, గాదె సుధాకర్ , కురెల్లి జనార్దన్ రెడ్డి , గుండె రంజిత్ , కార్యకర్తలు, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాల మెరుగుపై ప్రత్యేక దృష్టి

### డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి



ఖానాపూర్ ఏప్రిల్ 15 (జనంసాక్షి)ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అన్నారు. సోమవారం ప్రయాణ ప్రాంగణాన్ని సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రయాణ ప్రాంగణ పరిసరాలను పూర్తిగా పర్యవేక్షించారు. అలాగే ప్రైవేటు వాహనాలు ప్ర యాణ ప్రాంగణ పరిధిలో నిలుపరాధన్నారు. అదనపు వాహన స్టాండ్ కోసం ప్రత్యేక టెండర్ ను ఆహ్వానించనున్నట్లు చెప్పారు. అలాగే బస్సుల ట్రిప్పులను పెంచుతామన్నారు. ప్రయాణ ప్రాంగణంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు నేరుగా సమాచారం ఇవ్వాలని సమస్యను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట స్థానిక కంట్రోలర్ లు ఉన్నారు.

# ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి




**ములుగు బ్యూరో,ఏప్రిల్15(జనం సాక్షి):-**సోమవారం లోక్ సభ 2024 ఎన్నికలలో భాగంగా కలెక్టరేట్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శబరిష్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా లతో కలిసి తనిఖీ చేశారు.ముందుగా గోడౌన్ సీల్ పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి ఈవీఎం,వివిప్యాట్లు భద్రపరచిన గదిని పరిశీలిఒచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,గోడౌన్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని గోడౌన్ పరిది లోపలికి అనుమతించకూడదని అధికారులకు సెక్యూరిటీ, సిబ్బందికి సూచించారు. స్ట్రాంగ్ రూంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, అధికారులు సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరము డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసే ఈవిఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం స్థలం ను పరిశీలించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఎస్పి రవీందర్,ఎమ్మార్వోలు విజయభాస్కర్, రవీందర్,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ గెలుపు కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారు

## బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్



**రేగొండ,ఏప్రిల్15(జనం సాక్షి)**మండల కేంద్రంలో కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూత్ 223.224.225.226.227. లో ఇంటింటి ప్రచార నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజలందరూ కుల మతాల భేదం లేకుండా ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయడానికి సబ్బండ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని మోదీకి ప్రతినిధిగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణంతో ప్రపంచ దేశాలు భారతీయ యొక్క గొప్పతనాన్ని కొనియాడుతున్నారని యువత మోడీకి మద్దతు పలుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి పెండల రాజు,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేశం,విజయం నాయకులు కొడగాని రాకేష్, ఎర్రబాటి శివకృష్ణ,గన్ రెడ్డి లింగారెడ్డి,వరప్రసాద్,మండల రఘు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని శోభాయాత్ర ను అధిక సంఖ్యలో రాముని భక్తులు వచ్చి విజయవంతం చేయాలి



**భైంసా ఏప్రిల్ 15 జనం సాక్షి** నిర్మల్ జిలా ,,ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించే శ్రీరామనవమి శోభ యాత్రలో భాగంగా ఈరోజు హిందు వాహిని శాఖ వారు భైంసా పట్టణ ఏఎస్పీ కి శోభాయాత్ర గురించి విన్నపించడం జరిగిఒది. పట్టణ ఏఎస్పి ర్యాలీకి అనుమతి నిరాకరించడం జరిగింది.పోలీసులు శోభ యాత్రకు అనుమతించకపోవడంతో హిందు వాహిని శాఖ వారు హైకోర్టును ఆశ్రయించడంతో శ్రీరాముని శోభ యాత్రకు హైకోర్టు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలియ జేశారు.మన తెలుగు రాష్ట్రాల్లో కూడా శ్రీరామునీ శోభ యాత్ర నిర్వహించడానికి హైకోర్టు నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరం శ్రీరాముని శోభాయాత్ర చాలా గొప్పగా జరుపుకోవాలని ఎందుకంటే 500 సంవత్సరాల తర్వాత అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన జరిగింది కాబట్టి బుధవారం రోజు నిర్వహిఒచబోయే శ్రీ రాముని శోభాయాత్రకు పట్టణ మరియు ముదొల్ నియోజక వర్గ హిందూ బంధువులందరూ వ్యాపారస్తులు మరియు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరుపుకొని విజయవంతం చేయాలని మీడియా సమావేశంలో తెలియ జేశారు. శ్రీరాముని శోభయాత్ర గోశాల నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగి శాస్త్రి నగర్ రామ్ లీలా మైదానంలో ముగుస్తుంది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహిషా పట్టణ హిందు వాహిని శాఖతెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ప్రముఖ చింతపండు మహేష్ పట్టణ అధ్యక్షుడు ఆకుల రంజిత్ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్ ఉన్నారు

# లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు



**సిర్పూర్ టి ఏప్రిల్ 16(జనం సాక్షి)**సిర్పూర్ టి మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులలో లీగల్ మెట్రాలజీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. జిల్లా అధికారి ఎంఏ జలీల్, ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ ఏరియాలోని కిరాణా షాపుల పై దాడులు చేశారు. తూకాలు తక్కువగా ఉండటమే 26 కిలోల బియ్యపు సంచుల్లో ఒక కిలో తక్కువ రావడం జరిగిందని అధికారులు గుర్తించి షాపు యజమాని పై కేసు నమోదు చేసి 20.వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.తూకాలు తక్కువగా వేసి ప్రజలను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఆహ్వానించిన

## ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, ఏప్రిల్, 15 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని జైపూర్ మండలంలో గల గ్రామా లలోని బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోరిక మేరకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల్ నాయకులు చల్ల సత్యనారాయణ రెడ్డి, చల్ల విశ్వాంబర్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

## గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన

## చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్




**రేగొండ,ఏప్రిల్15(జనం సాక్షి)**వచ్చే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేం దుకు ప్రతీ ఒక్కరు సహకరిఒచాలని చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ అన్నారు. అందులో భాగంగా మండలంలోని చెన్నాపూర్, రూపిరెడ్డిపల్లి,విజ్జయ పల్లి,రాజక్క పల్లి, గోరుకొత్తపల్లి గ్రామాల్లో సోమవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామాల్లోని యువత క్షణికావేశాలకు గురికాకుండా సమన్వయంతో వ్యవహరించి సన్మార్గంలో పయనించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో రేగొండ ఎస్సై ఎన్. రవికుమార్,వి.శ్రీలత సిఆర్పిఎఫ్ ఆర్ఐ వీర్ పాల్ సింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్డర్ కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 15 (జనం సాక్షి)** మర్డర్ కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు విధించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మడికొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ. 10.07.2021 నాడు ఉదయము 5:30 గంటలకు సమయంలో రామ్ పేట గ్రామస్తుడు అలుపుల సమ్మయ్య , తన మనవడు సుప్రీత్తో వాకింగ్ కు మైసమ్మ కుంట వద్ద కు వెళ్లగా కళ్ళు మూసుకొని బండ పై యోగా చేస్తుండగా రాంపేట్ గ్రామస్తుడైన దాడబోయిన శంకరయ్య ఉదయం 6.30 గంటలకు పెప్పర్ స్ప్రే కొట్టి గొడ్డలి తో తలపై, చేతలపై, కాళ్లపై నరికి చంపినాడు . అప్పటి ఇన్స్పెక్టర్. రవికుమార్ కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.ఈ కేసును డీసీపీ బారీ ఏ సి పి తిరుమల్ పర్యవేక్షణాలో 13 మంది సాక్షుల విచారణ అనంతరం నిందితుడి పై నేరం రుజువైనందున జీవిత ఖైదు మరియు 5 వేల జరిమానా జిల్లా జడ్జిఎం కృష్ణమూర్తి శిక్ష విధించినారు. ప్రస్తుత మడికొండ ఎస్ హెచ్ ఓ డి ప్రతాప్, ఎస్ఐలు రాజబాబు, దివ్య,కోర్టు కానిస్టేబుల్ వి రాజేష్ సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం సత్యనారాయణ వాదించగా , లైసెన్ ఆఫీసర్ పరమేశ్వరి కేసులో సహకరించారు.